జిల్లా ఈసీ మెంబర్ పోకలకు సత్కారం

దెందులూరు: వైఎస్సార్‌సీపీ జిల్లా ఈసీ మెంబరుగా నియమితులైన పోకల రాంబాబును పలువురు నాయకులు బుధవారం సత్కరించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొంగర రత్నకుమార్ అబ్బాస్, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, మాజీ వార్డు మెంబర్ కరణం రంగారావు, సురేష్ పాల్గొన్నారు.



అర్హతే ప్రామాణికంగా ఇళ్ల స్థలాల మంజూరు

ఉంగుటూరు: అర్హతే ప్రామాణికంగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తూ ఆదర్శవంతంగా సీఎం జగన్ పనిచేస్తున్నారని అన్నారు. మండలంలో అర్హత ఉండి సాంకేతిక కారణాలు వల్ల పట్టాలు గతంలో పొందలేకపోయిన 29 మందిని గుర్తించారు. బుధవారం ఎమ్మెల్యే వాసుబాబు చేతుల మీదుగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, తహసీల్దారు వెంకట రమణ, మండల కన్వీనర్ మరడ మంగరావు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంద జయలక్ష్మి, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, సచివాలయాల మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వాసుబాబును కలిసిన పంచాయతీ పాలకవర్గం

భీమడోలు: వైఎస్సార్ సీపీ శ్రేణులు సంఘటితంగా ఉండి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. పోలసానిపల్లి సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే వాసుబాబును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ నేపథ్యంలో వాసుబాబు వారికి దిశానిర్దేశం చేసారు. వాసుబాబును కలిసిన వారిలో ఎంపీటీసీ అంబటి దేవీ, నాగేంద్ర ప్రసాద్, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రశాంతత

గణపవరం: గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బుధవారం ఆయన గణపవరం మండలం కేశవరంలో దాతల విరాళాలతో నూతనంగా నిర్మించిన వినాయకుని ఆలయాని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు.



ఉంగుటూరు ఎంపీడీవో ఆఫీసులో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

సర్పంచ్ మిడతాని కామేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు వేగేశ్న విజయదుర్గానందిని, సొసైటీ అధ్యక్షుడు దండు మురళీ, ఉప సర్పంచ్ దండు వాసురాజు పాల్గొన్నారు.

సుబ్బరాజుకు సన్మానం

గణపవరం: ప్రముఖ దాత, ఆధ్యాత్మికవేత్త, వేదవిజ్ఞన పరిషత్ నిర్వహణకు అండగా నిలిచిన సాగిరాజు సుబ్బరాజు ఆదర్శప్రాయుడని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మాదేటి సురేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నంద్యాల రామలింగరాజు, గణపవరం మాజీ సర్పంచ్ కూనిరెడ్డి సోమేశ్వరరావు అన్నారు. గణపవరం వేద పాఠశాల టీటీడీ కల్యాణ మండపంలో మూడురోజులుగా వేద విజ్ఞానపరిషత్ మహాసభలు నిర్వహిస్తున్నారు. పలువురు ఘనాపాఠీలు, వేద పండితులు, గాయత్రి బ్రాహ్మణసేవా సంఘం, అఖిలపక్షం ఆధ్వర్యంలో సాగిరాజు సుబ్బరాజును పౌరసన్మానం చేశారు. సాగిరాజు సాయిరాజు, సాగిరాజు ఆదిత్యవర్మ, దెందుకూరి ప్రసాదరాజు, సుశీల, దెందుకూరి ప్రసన్నవర్మ, ముదునూరి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

పెదవేగి : సకల సౌకర్యాలున్నా మానవాళికి దైవాశీస్సులు లేకపోతే అంతా శూన్యమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. బుధవారం పెదవేగి మండలం భోగాపురంలో రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. స్థానిక నాయకులు దిమ్మిటి రమేష్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని, జిల్లా వైఎస్సార్ సీపీ బీసీ నేత ఘంటా ప్రసాద్‌ను ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలువాతో సత్కరించారు. వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి జానంపేట బాబు, మండల కన్వీనర్ కామిరెడ్డి నాని, దిమ్మిటి రమేష్, పర్వతనేని నాగయ్య, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు లక్ష్మణస్వామి పాల్గొన్నారు.



నూతన ఆలయ నమూనాను ఎమ్మెల్యే కొఠారుకు వివరిస్తున్న దృశ్యం

అర్హుల ఓట్లు తొలగిస్తే శాఖాపరమైన చర్యలు

భీమడోలు: అర్హుల ఓట్లను తొలగిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఉంగుటూరు నియోజవర్గ పరిశీలకులు, ఏలూరు ఆర్డీవో పెంచల కిషోర్ అన్నారు. భీమడోలు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం బూత్ లెవెన్ స్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ ఎం.ఇందిరా గాంధీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో పెంచల కిషోర్ పోలింగ్ స్టేషన్ల వారీ తొలగింపబడిన ఓటర్ల జాబితాల్లోని అంశాలను పరిశీలించారు. ఇంటింటికీ ఆర్డీవో వెళ్లి విచారణ చేసారు. డిప్యూటీ తహసీల్దార్ షంషాద్దీన్, వీఆర్వోలు వినయ్, మార్కేండేయులు, సాల్మన్‌రాజు పాల్గొన్నారు.



భీమడోలులో ఓట్ల పరిశీలనలో పాల్గొన్న ఆర్డీవో పెంచల కిషోర్

ఓటర్ల జాబితా తనిఖీ

ఉంగుటూరు: ఓటర్ల జాబితా పారదర్శంకంగా ఉండాలని ఆర్డీవో పెంచల కిషోర్ అన్నారు. బుధవారం ఉంగుటూరు తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం, అనంతరం ఉంగుటూరు మునసబుగారి పేటలో ఓట్లు తనిఖీ చేశారు. తహసీల్దారు వెంకటరమణ, ఎన్నికల డీటీ పోతురాజు పాల్గొన్నారు.



వేదాల పరిరక్షణ అందరి బాధ్యత

గణపవరం: వేదాలు మన సంస్కృతీ సంప్రదాయాలకు మూలమని, వాటిని పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని పలువురు వక్తలు అన్నారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా గణపవరంలోని సఖ్యాభివర్ధక నిలయం వేద పాఠశాలలో బుధవారం వేద పరిషత్ సభ నిర్వహించారు. గణపవరం గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏటా జంద్యాల పౌర్ణమికి వేదవిజ్ఞాన సభ నిర్వహించి, వేద విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణత పత్రాలను అందజేయడం అభినందనీయమన్నారు. దేశం నలుమూలల నుంచి సుమారు 110 మంది వేద విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. వేద విద్యార్థులకు, పండితులకు సరిపల్లె గాయత్రి బ్రాహ్మణ సేవాసంఘం ఉచితంగా వసతి, భోజన సదుపాయాలను కల్పించారు. గాయత్రి బ్రాహ్మణసేవా సంఘ అధ్యక్షుడు కె.సూర్యనారాయణమూర్తి, కార్యదర్శి కె.సత్యనారాయణమూర్తి, కోశాధికారి కె.సుబ్బరాజు, కె.విశారద పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాఖీ పౌర్ణమి

దెందులూరు: రాఖీ పర్వదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అక్కచెల్లెమ్మలు తమ సోదరులకు రాఖీలను కట్టి స్వీట్లు తినిపించారు. వారి నుంచి ఆశీర్వాదాలు పొందారు. ఏలూరులో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు.

ఎమ్మెల్యే వాసుబాబుకు రాఖీలు కట్టిన మహిళా ప్రజాప్రతినిధులు

ఉంగుటూరు: రాఖీ పౌర్ణమి సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు చేతికి మండలంలోని మహిళా ప్రజాప్రతినిధులు రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. వాసుబాబుకు రాఖీ కట్టిన వారిలో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంద జయలక్ష్మి, నాచుగుంట సర్పంచి ఏలేటి సునీత, చేబ్రోలు ఎంపీటీసీ రాయిలక్ష్మి ఉన్నారు.

ప్రప్రథమంగా స్పోర్ట్స్ స్కూల్ కాంప్లెక్స్

దెందులూరు: ప్రప్రథమంగా గోపన్నపాలెం ఉన్నత పాఠశాలలో స్పోర్ట్ స్కూల్ కాంప్లెక్స్‌ను పాఠశాల హెచ్‌ఎం డాక్టర్ మరీదు మనోహర్ నిర్వహించారు. పీఈటీలు, స్కూల్ అసిస్టెంట్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, హెచ్‌ఎం మనోహర్, ఎంఈవో ఎవీఎస్‌వీ ప్రసాద్, ను సత్కరించారు. దెందులూరు నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా కే.రాజ్‌గోపాల్, చైర్మన్‌గా ఎల్‌వీడీ రవిబాబును నియమించినట్లు హెచ్‌ఎం మనోహర్ తెలిపారు.











